క్లుప్తంగా

ప్లేట్‌లెట్ల దానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ధర్మారావ్‌పేట్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న క్రిష్టాకర్ రావు అనే ఉపాధ్యాయుడు డెంగీతో బాధపడుతున్న ప్రదీప్ అనే యువకుడికి అత్యవసరంగా ఓ-పాజిటివ్ రక్తం ప్లేట్‌లెట్లను అందజేశారు. ప్రదీప్ కుటుంబీకులు రక్తదాతల సేవా సమితిని సంప్రదించగా వెంటనే స్పందించి అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 23సార్లు రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు.

పంటల పరిశీలన



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎండ్రియాల్ శివారులో శనివారం వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ.. మొక్కజొన్న, పత్తి, సోయా పంటలలో చీడపీడలు సోకాయని వాటి నివారణకు ఎకరానికి 300 గ్రాముల అసిఫేట్, 40 గ్రాముల అసిటామాప్రిడ్‌ను పిచికారీ చేయాలన్నారు. వరిలో కాండం తొలుచు ఉధృతంగా ఉందని ఎకరానికి 400 గ్రాముల కార్టాప్, హైడ్రో క్లోరైడ్, 60 మిల్లీ లీటర్ల క్లోరాంట్రనిలిప్రోల్‌ను పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో రాకేష్, సొసైటీ డైరెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

పోడు భూములు..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పల్లెబోగుడతండా పరిధిలోని పోడు భూములను శనివారం ఎంపీడీవో రఘు, ఈసీ సాయిలు పరిశీలించారు. గిరి వికాస్ పథకం కింద పోడు భూములలో విద్యుత్, నీటి సదుపాయం కల్పించేందుకు వారు పరిశీలించి వివరాలను సేకరించారు. వారివెంట సర్పంచ్ బద్దీబాయి, టీఏ సురేష్, పంచాయతీ కార్యదర్శి సునంద ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి): రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సూచించారు. శనివారం మండలంలోని ఉత్తునూర్‌లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలను పరిశీలించారు. వరిలో ఎండు ఆకు తెగులు సోకినట్లు గుర్తించారు. దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములను, ప్లాంటమైసిన్ లేదా అగ్రిమైసిన్‌ను 4గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలన్నారు. ఎకరానికి 0.4గ్రా ఎమామెక్టిన్ బెంజాయేట్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): బీబీపేట మండలానికి చెందిన తిమ్మయగారి సుభాష్‌రెడ్డి సహకారంతో మెల్లకుంటతండా, బెజుగంచెరువుతండాలో శనివారం జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి ఊరికి 25 చొప్పున ఎల్‌ఈడీ బల్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సురేందర్ సహకారంతో ముస్ముందు మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సర్పంచ్‌లు కేస్లీ భాయి, మంగ్లీ, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాడ్వాయి, ఎండ్రియాల్, చందాపూర్, చిట్యాల, సంతాయిపేట్, దేవాయిపల్లి తదితర గ్రామాలలో శనివారం రెడ్డి కులస్తులు పర్యటించారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకై రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారమే ఈ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత



పిట్లం/నిజాంసాగర్(జుక్కల్): పెద్దకొడప్‌గల్ మండలంలోని పోచారం గ్రామం వాసులు పాల్కే ఖేతన్, యూట్యూబ్‌లో క్లాసులు విని మెడిసిన్ సీటు సాధించారు. ఖేతన్ డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పిట్లంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హరీష్‌రెడ్డి రూ.1.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతే కాకుండా నాలుగేళ్ల చదువుకు అవసరమయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాల్కే ఖేతన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హరీష్ రెడ్డి మిత్రులు సునీల్, శివ, హసేన్, తాజొద్దీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



లింగంపేటలో..



జిల్లా కేంద్రంలో సీఎం దిష్టి బొమ్మను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శనివారం అంగన్‌వాడి సిబ్బంది సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను జిల్లా వ్యాప్తంగా దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇన్ని రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలకు కనీసం వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. ఈఎస్‌ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని విన్నవించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పలు పార్టీల నేతలు అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



దోమకొండలో..



ఎల్లారెడ్డిలో..



తాడ్వాయిలో



బాన్సువాడలో..



బీబీపేటలో ..



పిట్లంలో ..



గాంధారిలో..



నస్రుల్లాబాద్‌లో మోకాళ్లపై కూర్చొని నిరసన



నిజాంసాగర్‌లో ..

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- బిచ్కుంద సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బిచ్కుంద(జుక్కల్): ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. శనివారం ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. నెలలు గడుస్తున్నా సమస్యలు పరిష్కరించడం లేదని ఈ సందర్భంగా సర్పంచులు సభలో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సమన్వయంతో ముందుకెళ్లి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే అన్ని పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే మంజూరైన పనులు నిలిపివేయాల్సి ఉంటుందని, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరే విధంగా ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. సొసైటీ చైర్మన్లు బాలు, రాంరెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో ఆనంద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న మాలావత్ పూర్ణ



సదాశివనగర్‌లో అవగాహన కల్పిస్తున్న నేతలు

ఎల్లారెడ్డి: ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్ణ హాజరై మాట్లాడారు. సమర్థుడైన నాయకుడిని ఎన్నుకోవాలని, ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆర్డీవో మన్నె ప్రభాకర్, నోడల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్

ఈవీఎంలపై అవగాహన కల్పించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఎన్నికల్లో ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు ధర్మారావ్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారం ఈవీఎంలపై ప్రచారకర్త భక్తియారొద్దీన్ అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, సంగీత, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఉప సర్పంచ్ వంకాయల రవి, బడాల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐకేపీ డీపీఎం రమేశ్ బాబు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట: మహిళా సంఘ సభ్యులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ డీపీఎం రమేశ్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో అధ్యక్షులు సుతారి లక్ష్మి అధ్యక్షతన నెలవారి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి గ్రామ సంఘం లోన్స్ రికవరీ గురించి, 2023–24 సంవత్సరానికి గాను టార్గెట్ గురించి చర్చించారు. మహిళా సంఘ సభ్యులకు ఓటు హక్కు వినియోగం గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో ఏపీఎం సాయిల్, డీఎంజీ రామచంద్ర గౌడ్, సీసీలు శ్రీనివాస్, సాయిలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి ఆదరణ



ఇబ్రహీంపేట్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

బాన్సువాడ రూరల్: కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఇప్పటికే ప్రకటించిన రైతు డిక్లరేషన్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని టీపీసీసీ సభ్యులు కాసుల బాలరాజు అన్నారు. శనివారం ఇబ్రహీంపేట్‌లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, రైతులతో పాటు కౌలు రైతులకు, రైతుకూలీలకు ప్రతి పంటకు రైతుభరోసా నగదు సాయం అందిస్తామన్నారు. నాగారం గ్రామం నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. నాయకులు ఖలేక్, ఉద్దర హన్మాండ్లు, కేతావత్ రూప్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు విఠల్‌రెడ్డి, నాయకులు కాసుల రోహిత్, మంత్రి గణేష్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం నిర్వాహకుల నిరసన

నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి/మద్నూర్ : తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ జిల్లాలో పలు చోట్ల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. మోకాళ్లపై కూర్చుని, కళ్లకు గంతలు కట్టుకుని ఆందోళన చేశారు. ఐదు నెలల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరారు.



గోపాల్‌పేటలో మోకాళ్లపై కూర్చొని..



ఎల్లారెడ్డిలో కళ్లకు గంతలు కట్టుకుని..

సమాచారం..

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని మున్నూర్ కాపు సంఘంలో ఆదివారం జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని అధ్యక్షుడు దర్పల్ గంగాధర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంగారాం అధ్యక్షతన ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని, అతిథిగా గోవా పీసీసీ అధ్యక్షుడు అమిత్ పట్కర్ హాజరవుతున్నారని అన్నారు.

నేడు బాన్సువాడలో స్పీకర్ పర్యటన

బాన్సువాడ: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారు. మధ్యాహ్నం బీర్కూర్ మండలం తిమ్మాపూర్‌లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో స్పీకర్ పాల్గొననున్నారని బీఆర్ఎస్ నేత మోహన్‌నాయక్ తెలిపారు.

రేపు మాచారెడ్డిలో ప్రభుత్వ విప్..

మాచారెడ్డి(కామారెడ్డి): ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 25న మాచారెడ్డిలో పర్యటించనున్నట్లు గజ్యా నాయక్ తండా సర్పంచ్ హంజీ నాయక్ శనివారం తెలిపారు. మండల కేంద్రంతో పాటు గజ్యా నాయక్ తండా, కాకులగుట్ట తండా, ఘన్‌పూర్, లచ్చాపేట గ్రామాల్లో పర్యటిస్తారని వివరించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా డయాబెటీస్, షుగర్ పరీక్షలు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధి కొప్పుల నర్సారెడ్డి తెలిపారు.

వైభవంగా గణేశ్ ఉత్సవాలు



అన్నారంలో నిమజ్జనానికి తీసుకెళ్తున్న యువకులు



దోమకొండ: నిమజ్జనానికి తరలిస్తూ..



సదాశివనగర్: మిత్ర యూత్ మండపం వద్ద పూజలు

జిల్లాలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. భక్తులు మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కొన్ని మండపాల వద్ద గణేశ్ లడ్డూలకు వేలం పాట నిర్వహించారు. కామారెడ్డి విద్యానగర్ కాలనీ సాయిబాలాజీ అపార్ట్‌మెంట్ గణేశ్ లడ్డూను వేలం పాటలో టి.రవీందర్ గౌడ్ అనే వ్యక్తి రూ.పది వేల నూట పదహార్లకు దక్కించుకున్నారు. కొన్నిచోట్ల వినాయక విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లి శనివారం నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్దకొడప్‌గల్‌లోని గణపతి మండపం వద్ద ముస్లిం యువకుడు అఫ్రోజ్ అన్నదానం చేసి స్థానికుల మన్ననలు పొందారు. – సాక్షి నెట్‌వర్క్



దేవునిపల్లిలో కుంకుమ పూజలు



దోమకొండలో..



సాందీపని డిగ్రీ కళాశాలలో నృత్యాలు

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



కామారెడ్డి అర్బన్: కేంద్రం ఆమోదించిన మహిళా బిల్లులో బీసీల జనాభా ప్రకారం 50 శాతం సీట్లు రిజర్వు చేసినప్పుడే దానికి ప్రయోజనం ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.లక్ష్మిలు అన్నారు. శనివారం మహిళా బిల్లుపై బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడారు. వెంటనే బీసీల కుల గణన చేపట్టి రాజకీయంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుమప్రియ, చింతల సుజాత, బండి కవిత, ఎస్.భారతి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ధర్మారావ్‌పేట్‌లో ఎంపీటీసీ, బీజేపీ జిల్లా కార్యదర్శి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు నాయని మహిపాల్ యాదవ్ ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ



దోమకొండ: మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. ఐకేపీ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నల్లపు అంజలి, ఐకేపీ ఏపీఎం రాజు, సీసీలు రమేష్, రాజేశం, రవి, తదితరులు పాల్గొన్నారు.

కుస్తీలో గోల్డ్ మెడల్



నిజాంసాగర్: ఉమ్మడి జిల్లా స్థాయి కుస్తీ, పరుగు పందెం పోటీల్లో అచ్చంపేట ఎస్సీ వసతి గృహం విద్యార్థులు సత్తా చాటారు. అండర్ –17 విభాగం కుస్తీ పోటీలో ప్రశాంత్ తలపడి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే 800 మీటర్ల పరుగు పందెంలో బబ్లూ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. వసతి గృహ వార్డెన్ కిశోర్, విద్యార్థులను అభినందించారు.

సంక్షిప్తం

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. పల్లెబోగుడతండా, జలాల్‌పూర్ గ్రామాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి వారు రోడ్లను ఊడ్చారు. సర్పంచ్‌లు బద్దీబాయి, క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శులు సునంద, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కారెగాంలో శ్రమదానం

పిట్లం(జుక్కల్): కారెగావ్‌లో శనివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులలో, ప్రభుత్వ పాఠశాల వద్ద చీపుర్లతో ఊడ్చి చెత్తాచెదారాన్ని ఎత్తివేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుసేన్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ శ్రమదానం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సర్పంచ్ దుర్గయ్య, ఉప సర్పంచ్ గంగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజికసేవ, రక్తదానం, ఆధ్యాత్మికతపై అవగాహన

కామారెడ్డి అర్బన్: విద్యార్థులు చిన్ననాటి నుంచే సామాజిక సేవ, రక్తదానం, ఆధ్యాత్మికత అవగాహన కల్గి ఉండాలని రెడ్ క్రాస్ అసోసియేషన్ జిల్లా సమమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. శనివారం స్థానిక శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఇస్కాన్ కామారెడ్డి శాఖ ప్రతినిధి వెంకటదాస్, ప్రిన్సిపాల్ జలిగామ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు రేవంతప్ప, సతీష్, ఓర విఠల్, హన్మాండ్లు తదితరులున్నారు.

రేపల్లెవాడలో వైద్య శిబిరం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): రేపల్లెవాడలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. మత్తమాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యుడు శివకృష్ణ ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ సాయిరాం, గ్రామస్తులు తదితరులున్నారు.

సోయా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మద్నూర్(జుక్కల్): వింత వైరస్‌తో నష్టపోయిన సోయాబీన్ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. మండలానికి సమీపంలోని శివారులో శనివారం బీఎస్పీ నాయకులు నష్టపోయిన సోయాబీన్ పంటలను వారు పరిశీలించారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

భిక్కనూరు: రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జాయింట్ సెక్రటరీ డాక్టర్ కిరణ్ రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం సౌత్‌క్యాంపస్‌లో రిలే నిరసన దీక్ష శిబిరంలో కూర్చున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఆమె సంఘీభావం తెలిపారు.

కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ గుప్తా, యాలాద్రి, సునీత, నరసయ్య, రమాదేవి, శ్రీకాంత్, నిరంజన్‌శర్మ, వైశాలి, సరిత, దిలీప్‌లు పాల్గొన్నారు.